నేటి మనదేశమ్ సంపాదకీయం

కేంద్ర నిర్ణయాలపై నిరుద్యోగుల అగ్నిపథం!

ప్రధాని మోదీ ఎనిమిదేళ్లుగా దేశంకోసం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు ఊరట కలిగించేలా లేవు. అలాగే నిరుద్యోగ సమస్యను పరిష్కరించే ప్రయత్నాలు ఏనాడు చేయలేదు. అంతేగాకుండా ప్రభుత్వరంగ సంస్థలను అనుయాయులకు తెగనమ్మడంతో ఉన్న ఉపాధి ఉద్యోగావకాశాలు పోయాయి. అయినా కళ్లు తెరవని మోడీ తను అనుకున్న రీతిలోనే ముందుకు సాగుతున్నారు. దేశ ప్రయోజనాలు, ప్రజల ప్రయోజనాలపై ఏనాడూ చర్చించకుండా ఎనిమిదేళ్ల పాలనపై ప్రకటనలతో సొంత డబ్బా కొట్టుకుంటున్నారు. జిఎస్టీతో భారీగా వసూళ్లు దండుకుంటున్నారు. గ్యాస్, పెట్రో ధరలతో దోచుకుంటున్నాయి. అయినా నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగాల కల్పనలో శ్రద్ధ చూపడం లేదు. అంతేగాకుండా వివాదాస్పద నిర్ణయాలతో ప్రజల్లో లేని ఆందోళన కలిగిస్తున్నారు. సైనిక నియామకాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకంపై దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. నాలుగేళ్ల తర్వాత 75 శాతం మందిని నిరుద్యోగులుగా మార్చే ఈ పథకం వద్దని, పాత పద్ధతిలోనే నియామక ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేస్తూ పలు రాష్ట్రాల్లో ఆందోళనలు జరుగుతున్నా.. నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఇప్పటికే బిహార్, యూపీలలో పలుచోట్ల ఆందోళనకారులు రైళ్లకు నిప్పుపెట్టారు. తాజాగా సికింద్రాబాబ్‌కు కూడా ఆ సెగ పాకింది. కేంద్రం తీసుకుని వచ్చిన అగ్నిపథ్ విధానాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో నిరుద్యోగ యువత ఆందోళనలు కొనసాగిస్తున్న తీరు ప్రజల్లో ఉన్న అభద్రతను గుర్తు చేస్తోంది. బిహార్, యూపీల్లో.. ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. కర్రలతో రైల్వేస్టేషన్లలోకి ప్రవేశించిన ఆందోళనకారులు.. రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. బిహార్‌లోని లఖీసరాయ్ రైల్వే స్టేషన్‌లో ఓ రైలుకు కొంతమంది దుండగులు నిప్పుపెట్టారు. ఈ ఘటనలో ఐదు కంపార్ట్‌మెంట్లు కాలిపోయాయి. ఆందోళనకారులు నిప్పుపెట్టడంతో రైల్లోని ప్రయాణికులు భయాందోళనలకు గురైనట్లు పోలీసులు తెలిపారు. వీడియో తీయకుండా ఆందోళనకారులు.. తమ ఫోన్లను లాక్కున్నట్లు స్థానిక పోలీసు సిబ్బంది వెల్లడించారు. బెగూసరాయ్, బెట్టియా ప్రాంతాల్లోనూ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. కర్రలతో రైల్వేస్టేషన్‌లలోకి ప్రవేశించిన ఆందోళనకారులు.. రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. ఆందోళనలతో బిహార్‌లో రైళ్లు, బస్సుల రాకపోకలకు అంతరాయం తలెత్తింది. రైల్వే ఆస్తులను ధ్వంసం జరుగుతోంది. కేంద్రం ప్రకటించిన అగ్నిపథ్ పథకం ద్వారా.. 17.5 నుంచి 21 ఏళ్లు మధ్య ఉన్న యువకులు త్రివిధ దళాలలో చేరవచ్చు. ఈ ఏడాదికి మాత్రం గరిష్ఠ వయోపరిమితిని 23 ఏళ్లకు పెంచారు. నాలుగేళ్ల పాటు సేవలు అందించాక వీరిలో 25 శాతం మందికి మాత్రమే సైన్యంలో కొనసాగే అవకాశం ఉంటుంది. ఈ పథకం కింద సైన్యంలో చేరిన వారిని 'అగ్నివీరులు'గా పిలుస్తారు. ఈ ఏడాది మొత్తం 46 వేల మంది సైనికులను నియమించనున్నట్లు రక్షణ శాఖ ఇటీవలే ప్రకటించింది. ఈ క్రమంలో సైనిక ఉద్యోగార్థులతో పాటు విపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అగ్నిపథ్ పేరిట నిరుద్యోగులకు అగ్నిపరీక్ష పెట్టొద్దని కేంద్రంపై విమర్శలు గుప్పించారు. అగ్నిపథ్‌తో తమ జీవితాలతో ఆదుకోవద్దంటూ ఆర్మీ అభ్యర్థులు సికింద్రాబాద్ స్టేషన్‌లో బీభత్సం సృష్టించారు. ఒక్కసారిగా విరుచుకుపడిన విద్యార్థులతో రైల్వే స్టేషన్ ప్రాంగణం, ప్లాట్‌ఫారమ్స్‌ల దగ్గర యుద్ధవాతావరణం నెలకొంది. అరంగట పాటు కొనసాగిన ఆందోళనతో రైలు బోగీలు మంటల్లో మాడిమసయ్యాయి. ఓవైపు రెండుకోట్ల ఉద్యోగాలంటూ ప్రకటించిన మోడీ దానిని మరచిపోచారు. తాజాగా అగ్నపథ్‌తో అగ్గి రాజేశారు. ఈ క్రమంలో ఖాళీల భర్తీకి కంటితుడుపుగా రాబోయే ప్దదెనిమిదిమాసాల్లో 10 లక్షల ఉద్యోగాలు భర్తీచేయబోతున్నట్టు ప్రధానమంత్రి కార్యాలయం ఇటీవల ట్వీట్ చేసింది. అన్ని ప్రభుత్వ శాఖల్లో మానవవనరుల స్థితిగతులను సమిక్షించిన తరువాత, యుద్ధప్రాతిపదికన ఏడాదిన్నరలోగా 10 లక్షల ఉద్యోగాలు నింపేయాలని నరేంద్ర మోదీ ఆదేశించారన్నది ఆ ట్వీట్ సారాంశం. ప్రభుత్వరంగంలో ఉన్న వివిధ ఖాళీల గురించి మోదీని విపక్షాలు అడపాదడపా ప్రశ్నిస్తున్నా పెద్దగా స్పందిలేదు. నిరుద్యోగ సమస్యపై ఎక్కడా చర్చించలేదు. ఇదే సమయంలో దేశ రక్షణ రంగంలోకి స్వల్పకాలిక కాంట్రాక్టు సైనికులను తీసుకువచ్చే అగ్నిపథాన్ని ఆవిష్కరించడంతో అగ్నివీరులుగా మారవలసిన యువత రైళ్ళనూ బస్సులనూ తగుల బెడుతు న్నందున కాబోలు, మోదీ మిలియన్ ఉద్యోగాల ప్రకటన చేసి ఉంటారు. అయితే ఇదేదీ యువతలో భరోసా నింపేలా కనిపించడం లేదు. జాబ్ కాలెండర్ ప్రకటించాలని, ఎన్నికలతో, రాజకీయాలతో సంబంధం లేకుండా అది ఏటా విధిగా అమలవుతూ ఖాళీ అయిన ఉద్యోగాలను భర్తీచేస్తూ పోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. మోదీ ఉద్యోగ భర్తీకి సంకల్పించినందుకు నిజానికయితే యువత ఆనందం వ్యక్తం చేయాలి. కానీ ఎనిమిదేళుగా లేని ప్రకటన ఇప్పుడే రావడంతో కాలమంతా గగడిచిపోయింది. అందుకే నిరుద్యో సమస్యపై విపక్షాలు అదేపనిగా విమర్శలు చేస్తున్నాయి. ఎనిమిదేళ్ళక్రితం ఆయన ఎన్నికల ప్రచారంలో ఏటా 2 కోట్ల ఉద్యోగాలు నింపుతానని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తున్నాయి. ఇప్పుడు 10 లక్షల ఉద్యోగాలను ఏడాదిన్నరలో నింపబోతున్నామని అంటున్నారు. ఈ ఉద్యోగాల్లో 90 శాతం ఖాళీ అయిన కుర్చీలను భర్తీచేసేవే తప్ప, కొత్తగా ఉపాధినిచ్చేవి కావు. దేశాన్ని కాపాడవలసిన సైనికుడిని కూడా నాలుగేళ్ళు ఉద్యోగంలో ఉంచి, ఆ తరువాత ఓ నాలుగురాళ్ళు చేతికిచ్చి పంపించేస్తానని చెబుతున్నప్పుడు ఈ ప్రభుత్వం స్వల్పకాలిక ఉపాధితో మభ్యపెడుతుందన్నది యువత గమనించి ఆందోళలకు పూనుకుంటోంది. ఇంకా యువతను, దేశప్రజలను మభ్యపెట్టడం కుదరదని బిజెపి శ్రేణులు గుర్తిస్తే మంచిది.

ట్రాన్స్‌ఫార్మర్ల అందించడంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

- అధికారులు అవినీతికి పాల్పడితే 14400 ఫిర్యాదు చేయండి: :జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం, జూన్ 17(నేటి మనదేశమ్ ప్రతినిధి): విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు అందించే విషయంలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ లు పాల్గొన్నారు. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఆలస్యంగా ట్రాన్స్‌ఫార్మర్ ఇస్తూ మళ్లీ వాళ్ల చేతే ట్రాన్స్ ఫార్మర్ల రవాణా ఖర్చులు చెల్లిస్తున్న పరిస్థితి తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి పద్ధతికి చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాన్స్ ఫార్మర్ల ఉత్పత్తిలో ఉన్న ఇబ్బంది కారణంగా సకాలంలో ఇవ్వలేని పరిస్థితి అర్థం చేసుకోగలం కానీ అవినీతి హేయమైన చర్య అన్నారు. రైతులు సైతం అవినీతిని సహించొద్దని, 14400 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో రైతులను ప్రత్యామ్నాయ పంటలు వేసేలా ప్రోత్సహించడంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు పెద్దన్న పాత్ర పోషించాలన్నారు.

రైతులు ఈకేవైసీ, ఈ క్రాప్ బుకింగ్ లో ఖచ్చితత్వంతో పంట నమోదు చేయించడం వల్ల నష్ట పరిహారం అందడంలో సమస్యలు ఎదురవ్వవన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఈ క్రాప్ బుకింగ్ పక్కాగా నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆత్మ హత్యలు చేసుకుని పరిహారం అందని రైతులకు వెంటనే పరిహారం అందేలా చూడాలన్నారు. ఇంటి పెద్దను పోగొట్టుకున్న కుటుంబాలను కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదన్నారు. ఈ ఏడాది జిల్లాకు రూ.629 కోట్ల పంట నష్ట పరిహారం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాజశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఉమ్మడి అనంతపురము జిల్లాలో రూ.900 కోట్ల పంట బీమా అందించడం జరిగిందని ఆ స్థాయిలో విభజిత అనంత జిల్లాకు పరిహారం అందించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈకేవైసీ పూర్తి కాని కారణంగా పలు రైతులకు పంట బీమా అందలేదని, సాంకేతిక ఇబ్బందులను తొలగించి వారికి కూడా పరిహారం అందేలా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడీ చంద్రా నాయక్, ఇతర వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, మండల అగ్రి అడ్వైజరీ బోర్డుల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి రైతులు దగ్గర కావాలి

- మాజీ జెడి లక్ష్మీనారాయణ సూచన

కాకినాడ,జూన్17: ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ కోరారు. దీంతో గ్రామాల్లో ఉపాధి కూలీలకు నిరంతరాయంగా పనులు దక్కుతాయన్నారు. అలాగే వ్యవసాయ పనులు కూడా చురుకుగా సాగుతాయన్నారు. ఉత్తుత్తి పనులకు ఇక చెక్ పడగలదన్నారు. వ్యవసాయ రంగంలో కూలీలు దొరక్క రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. ఉపాధి హామీ పథకం కూలీలను వ్యవసాయ రంగం వైపు మళ్లిస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. 25 శాతం చెల్లింపులు, ప్రభుత్వం 75 శాతం చెల్లింపులు జరిపేలా ఒక విధానాన్ని తీసుకువస్తే వ్యవసాయం ఎంతో లాభదాయకం అవుతుందన్నారు. కౌలురైతులకు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు అందించాలన్నారు. రైతులు వ్యాపారులుగా ఆలోచించాలన్నారు. ఇందుకు గ్రామాల్లో వ్యవసాయ ఉత్పత్తుల రూపాంతరానికి చిన్నచిన్న యూనిట్ల ఏర్పాటుకు రైతులు కృషి చేయాలన్నారు. ఇజ్రాయిల్, వియత్నాం వంటి దేశాల్లో పద్ధతులు ఇక్కడ రైతులు అవలంభించాలన్నారు. ప్రకృతి వ్యవసాయమే లాభదాయకం రైతులకు ప్రకృతి వ్యవసాయమే లాభదాయకమని ఆ దిశగా రైతులు చర్యలు చేపట్టాలన్నారు.

గోవుల మూత్రంతో జీవామృతం తయారు చేసుకుని పంటలు పండించుకోవాలన్నారు. గతేడాది ధర్మవరం లో తాము చేపట్టిన 12 ఎకరాల పొలంలో ప్రకృతి సేద్యం ద్వారా 12 టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. ప్రకృతి వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగం చేయాలని, దీనివల్ల వ్యవసాయ కూలీల అవసరం ఉండద న్నారు. మా కౌలుపొలంలో 15 రోజులకొకసారి డ్రోన్‌ల ద్వారానే పనులు చేపట్టామన్నారు.(ఆర్‌ఎన్‌ఎ)

కాల్పుల్లో గగాయపడ్డ వారికి గాంధీలో చికిత్స

వారి ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్యులు

హైదరాబాద్,జూన్17: అగ్నిపథ్‌కు వ్యతిరేకంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఆర్మీ ఉద్యోగార్థులు చేపట్టిన ఆందోళన కాల్పులకు దారి తీసింది. పలు రైళ్లకు నిప్పు పెట్టిన ఆందోళనకారులు.. రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒకరు మృతి చెందగా, మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఒకరికి కాలు ఫ్యాక్చర్ కాగా, మరొకరికి ఛాతీలో బుల్లెట్ దిగింది. ఈ ఇద్దరికి వైద్యులు సర్జరీ నిర్వహిస్తున్నారు. మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని గాంధీ వైద్యులు స్పష్టం చేశారు.(ఆర్‌ఎన్‌ఎ)

రెండు కార్లు ఢీ: ఇద్దరు చిన్నారుల మృతి

న్యూఢిల్లీ,జూన్17: బీఎండబ్ల్యూ కారు, మరో కారును వేగంగా ఢీకొట్టింది. దీంతో అది పల్టీలు కొట్టి ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపై పడింది. ఈ సంఘటనలో పలువురు గాయపడగా అన్నాచెల్లెళ్లు అయిన ఇద్దరు పిల్లలు మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం 4.30 గంటలకు లోధి రోడ్ ఫ్లై వోవర్ వద్ద వేగంగా వెళ్తున్న బీఎండబ్ల్యూ కారు, వ్యాగన్ ఆర్ కారును బలంగా ఢీకొట్టింది. దీంతో ఆ కారు పల్టీలు కొట్టి ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపై పడింది. ఈ ప్రమాదంలో ఆరేండ్ల రోషిణి, పదేళ్ల ఆమె అన్న అమిర్ చనిపోయారు. వ్యాగన్ ఆర్ కారు డ్రైవర్‌తో సహా 8 మంది గాయపడ్డారు. మరోవైపు బీఎండబ్ల్యూ కారు ఆగకుండా అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా బీఎండబ్ల్యూ కారు యజమానిని గుర్తించారు. అతడి ఇంటికి వెళ్లి ఆరా తీయగా కారును సర్వీస్ కోసం తన మేనల్లుడు సాహిల్ నారంగ్‌కు ఇచ్చినట్లు చెప్పాడు. దీంతో పోలీసులు నిర్మాణ్ విహార్‌లో నివాసం ఉంటున్న సాహిల్ ఇంటికి వెళ్లి అతడ్ని అరెస్ట్ చేశారు. సర్వీసింగ్ సెంటర్‌లో ఉన్న కారును స్వాధీనం చేసుకున్నారు. కాగా, బీఎండబ్ల్యూ కారును కొత్తగా కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎయిర్‌పోర్ట్ నుంచి వస్తూ కారును డ్రైవ్ చేస్తున్న సాహిల్ నారంగ్, కారు స్పీడ్ దాని కంట్రోల్‌ను పరీక్షించే క్రమంలో వ్యాగన్ ఆర్ కారును బలంగా ఢీకొట్టినట్లు వెల్లడించారు.

మొదటి పేజీ తరువాయి

అగ్నిపథ్ పథకంపై దేశవ్యాప్తంగా ఆందోళనలు

ఆమె కుమారుడు తెలిపారు. ఈ దాడుల్లో భారీగా నష్టపోయామని చెప్పారు. ప్రస్తుతం రేణు దేవి పట్నాలో ఉన్నారని వెల్లడించారు. యూపీలోని బలియా జిల్లాలో ఓ రైల్వేస్టేషన్‌లోకి ప్రవేశించిన ఆందోళనకారులు.. రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. రైలుబోగీలకు.. నిప్పుపెట్టారు. అక్కడున్న పోలీసు సిబ్బందిపైకి రాళ్లు విసిరినట్లు స్థానిక డీఎం సౌమ్య అగర్వాల్ వెల్లడించారు. వీరిలార్క్ స్టేడియంలో సమావేశమైన నిరసనకారులు.. అక్కడ నుంచి బలియా రైల్వేస్టేషన్‌కు ర్యాలీగా వచ్చి విధ్వంసం సృష్టించినట్లు.. తెలిపారు. స్టేషన్ వెలుపల బస్సులపై సైతం నిరసనకారులు దాడి చేసినట్లు వివరించారు. ఆందోళనల్లో ఈస్ట్ సెంట్రల్ రైల్వే పరిధిలోని మూడు రైళ్లల్లోని బోగీలు, బిహార్‌లోని కుల్హరియాలో ఓఖాళీ రేక్, యూపీలోని బలియాలో ఓ కోచ్‌ను ధ్వంసమైనట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అగ్నిపథ్ పథకం ద్వారా.. 17.5 నుంచి 21 ఏళ్లు మధ్య ఉన్న యువకులు త్రివిధ దళాలలో చేరవచ్చు. ఈ ఏడాదికి మాత్రం గరిష్ఠ వయోపరిమితిని 23 ఏళ్లకు పెంచారు. నాలుగేళ్ల పాటు సేవలు అందించాక వీరిలో 25 శాతం మందికి మాత్రమే సైన్యంలో కొనసాగే అవకాశం ఉంటుంది. ఈ పథకం కింద సైన్యంలో చేరిన వారిని 'అగ్నివీరులు'గా పిలుస్తారు. ఈ ఏడాది మొత్తం 46,000 మంది సైనికులను నియమించనున్నట్లు రక్షణ శాఖ గత మంగళవారం ప్రకటించింది. ఈ క్రమంలో సైనిక ఉద్యోగార్థులతో పాటు విపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి.

రణరంగంగా మారిన సికింద్రాబాద్ స్టేషన్

దగ్ధం అయ్యాయని, 40 బైక్‌లు కూడా ధ్వంసం చేశారని రైల్వే సీపీఆర్వో రాకేష్ వెల్లడించారు. 44 ఎమ్ఎమ్‌టీఎస్ రైళ్లు రద్దుచేసినట్లు తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఆందోళనకారులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. అలాగే రైల్వేస్టేషన్‌లో అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. గాయపడిన వారిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ రక్తసిక్తంగా మారింది. పోలీసులపై ఆందోళనకారులు రాళ్లురువ్వారు. అయితే సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఘటనకు ఎన్ఎస్‌యూఐకి ఎలాంటి సంబంధం లేదని ఎన్ఎస్‌యూఐ నేత బల్మూరి వెంకట్ తెలిపారు. ఎన్ఎస్‌యూఐ చేస్తుందని మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని పేర్కొన్నారు. ఆర్మీ అభ్యర్థుల ఆకస్మిక దాడితో పోలీసులు ఏమీ చేయలేకపోయారు. ఏం జరగుతుందో తెలిసేలోపే సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అగ్నిగుండంగా మారింది. రెండు గంటల నుంచి రైల్వేస్టేషన్‌లో విధ్వంసకాండ కొనసాగుతోంది. మూడు ప్లాట్‌ఫామ్‌లలో నిరసనకారులు బీభత్సం సృష్టించారు. 20 బైక్‌లకు నిప్పు పెట్టారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద విద్యార్థులు బైఠాయించారు. అగ్నిపథ్‌ను రద్దు చేయాలంటూ వందల మంది ఆర్మీ అభ్యర్థులు విధ్వంసానికి దిగారు. ప్యాసింజర్ రైలు, పార్శిల్ బోగీలకు, స్టాళ్లకు ఆర్మీ అభ్యర్థులు నిప్పు పెట్టారు. రైళ్లపై రాళ్ళు విసరడంతో భయంతో ప్రయాణికులు పరుగులు తీశారు. ఆర్మీ అభ్యర్థుల దాడిలో పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. పరిస్థితి చేయిదాటడంతో సికింద్రాబాద్ స్టేషన్‌లో అన్ని రైళ్లను అధికారులు నిలిపేశారు. రైల్వేస్టేషన్ వద్ద ఆర్టీసీ బస్సులను కూడా ఆందోళనకారులు ధ్వంసం చేశారు. అగ్నిపథ్ ఆందోళన హైదరాబాద్‌కు పాకింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అగ్నిపథ్‌ను రద్దు చేయాలంటూ రైల్వే స్టేషన్ బయట ఉన్న ఆర్టీసీ బస్సులను ఆర్మీ అభ్యర్థులు ధ్వంసం చేశారు. అంతటితో ఆగకుండా రైల్వే స్టేషన్‌లోకి చొచ్చుకెళ్లిన ఆందోళనకారులు.. ప్లాట్‌ఫారమ్ మీద ఉన్న రైళ్లపై కూడా రాళ్లు విసిరారు. ఇక నిరసనకారుల ఆందోళనతో అధికారులు రైళ్లను నిలిపివేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా రైల్వే స్టేషన్లలో భద్రత పెంపు

రైల్వేస్టేషన్‌లు, లోకోషెడ్ డీఆర్ఎం కార్యాలయం తదితర ప్రాంతాల్లోనూ అదనపు బలగాలను ఉంచారు. ఆర్పీఎఫ్ బృందాలు సీసీ కెమెరాలను నిశితంగా పర్యవేక్షిస్తూ భద్రతాపరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. ఆందోళనల నేపథ్యంలో గుంటూరు, నరసరావుపేట, బాపట్ల రైల్వేస్టేషన్లలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకండా.. ముందస్తు చర్యలు చేపట్టారు. భారీగా ఆర్పీఎఫ్ బలగాలు మోహరించారు. తిరుపతి రైల్వే స్టేషన్‌లోనూ అధికారులు అప్రమత్తమయ్యారు. స్టేషన్ రెండు ప్రవేశ ద్వారాలు మూసివేశారు. స్టేషన్‌లో భద్రత పెంచారు.

ఉద్యోగుల నియామకంపై కార్యాచరణ

పోస్టులు ఇంకా భర్తీచేయాల్సి ఉందన్నారు. భర్తీచేయాల్సిన పోస్టుల్లో 1198 పోస్టులు వైద్య ఆరోగ్యశాఖలోనే ఉన్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.26లక్షలమందికి పర్మినెంట్ ఉద్యోగాలు ఇచ్చామని సిఎం అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంద్వారా మరో 50వేలమందిని ప్రభుత్వంలోకి తీసుకున్నాము. ఇలా పలు శాఖల్లో పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పన జరిగింది. విద్యా, వైద్యంపై చాలా డబ్బు వెచ్చించి ఆస్పత్రులు, విద్యాలయాలు కడుతున్నామని సీఎం జగన్ స్పష్టం చేశారు. ఇక్కడ ఖాళీలు భర్తీచేయకపోవడం సరికాదు. భర్తీ చేయకపోతే వాటి ప్రయోజనాలు ప్రజలకు అందవు అని సీఎం జగన్ తెలిపారు. ఉన్నతవిద్యలో టీచింగ్ పోస్టుల భర్తీలో పారదర్శకత, సమర్థతకు పెద్ద పీటవేసేలా నిర్ణయాలు ఉండాలని సీఎం జగన్ స్పష్టం చేశారు. రెగ్యులర్ పోస్టులు అయినా, కాంట్రాక్టు పోస్టులు అయినా పారదర్శకంగా నియమకాలు జరగాలి. దీనికోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. పోలీసు ఉద్యోగాల భర్తీపైన కూడా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. పోలీసు విభాగం, ఆర్థికశాఖ అధికారులు కూర్చొని వీలైనంత త్వరగా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని తెలిపారు. వచ్చే నెల మొదటివారంలో సీఎంకు నివేదించాలన్న చెప్పారు. కార్యాచరణ ప్రకారం క్రమం తప్పకుండా పోలీసు ఉద్యోగాలను భర్తీ చేయాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశానికి డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, మహిళా శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఏఆర్ అనురాధ, జలవనరులశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి ఎం ఎం నాయక్, కాలేజీ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ కె హేమచంద్రారెడ్డి, హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్ కుమార్ గుప్త, జీఏడీ కార్యదర్శి (సర్వీసులు మరియు హెచ్‌ఆర్ఎం) హెచ్ అరుణ్ కుమార్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

SHRIRAM HOUSING FINANCE

శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయము: లెవెల్-3, వొక్‌హార్ట్ టవర్స్, ఈస్ట్‌వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఈస్ట్), ముంబాయి-400 051,
Tel : 0224241 0400, 022 4060 3100. **వెబ్‌సైట్ :** www.shriramhousing.in
రిజిష్టర్డ్ ఆఫీస్ : ఆఫీస్‌నెం.123, అంగప్ప నాయికన్‌వీధి, చెన్నై-600001,
బ్రాంచ్ కార్యాలయము : 2వ అంతస్తు, ఫతేపురియా టవర్స్, యాక్సిస్ బ్యాంక్ పైన, రాణిగంజ్, సికింద్రాబాద్ - 500003.

అపెండిక్స్- IV-A [రూల్ 8(6)కు ఉన్న ప్రొవిజన్ చూడండి] **స్థిర ఆస్తులను విక్రయించుట కొరకు నోటీస్**

సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, **2002** (పేర్కొన్న చట్టం) మరియు నియమం 8(6) సెక్యూరిటీవడ్డీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు **2002** (పేర్కొన్న నియమాలు) అనుసరించి ఈ క్రింద వివరించిన స్థిర ఆస్తులను విక్రయించుట కొరకు ఈ-వేలం విక్రయ నోటీసు. సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకముగా రుణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ నోటీసు ద్వారా తెలియచేయునది ఏమనగా ఈ క్రింద వివరించబడిన ఆస్తులు శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి తనఖా పెట్టబడినవి/చార్జ్ చేబడినవి. శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి గారు సదరు ఆస్తులను భౌతికంగా స్వాధీనపరుచుకొన్నారు. కావున వాటిని **"ఉన్నవి ఉన్నట్లు", "ఎలా ఉంటే అలా"** మరియు **"అక్కడ ఏమి ఉన్నా గాని"** అనే పద్ధతిలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు పట్టికలో పేర్కొన్న సదరు రుణగ్రహీతలు మరియు హామీదారులు నుండి బాకీ ఉన్న సొమ్మును రికవరీ చేసుకొనుటకు **23-07-2022 న ఉ. 11.00 గం. నుండి మధ్యాహ్నం 01.00 వరకు** ఈ-వేలం ద్వారా అమ్మకం చేస్తున్నారు. కావున రుణగ్రహీతలు మరియు హామీదారులుకు తెలియచేయునది ఏమనగా, బాకీ ఉన్న సొమ్ము స్థిర ఆస్తుల యొక్క క్లుప్త వివరణ మరియు ఆస్తులపై ఉన్న భారాలు, స్వాధీన విధానము, రిజర్వ్‌ధర మరియు ధరావతు సొమ్ము, వేలం జరిపే తేది మరియు సమయము ఈ క్రింద ఇవ్వబడినవి.

రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారుల పేర్లు	13(2)డిమాండ్ నోటీసు యొక్క తేది మరియు సొమ్ము(అమౌంట్)	రిజర్వు ధర(రూ.) & బిడ్ ఇంక్రిమెంట్	ధరావతు సొమ్ము జమ (ఇయంవ్‌డి) వివరాలు	వేలం యొక్క తేది మరియు సమయం	సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. శ్రీ యం. చెల్లమురుగయ్య, S/o శ్రీ యం. మునిరత్నం, 2. శ్రీమతి యం. భువనేశ్వరి, W/o శ్రీ యం. చెల్లమురుగయ్య, ఇరువురి నివాసం : ఇం.నెం. 13-23, శివాలయం వీధి, శివాలయం గుడి దగ్గర, వెంకటగిరి టౌన్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524132 మరియు డోరు నెం. 4-19, రాజావీధి, తొల్లగుంట, ధర్మరాజుల గుడి దగ్గర, వుత్తూరు, చిత్తూరు-517582 మరియు నివాసం: ప్లాట్ నెం. 16, 17, & 18, ఇం.నెం. 5/26 దగ్గర, కాలేజిమిట్ట, వెంకటగిరి(టౌన్), నెల్లూరు (జిల్లా)- 517582 స్వాధీనత తేది & విధానము **25-04-2022** **భౌతిక స్వాధీనము** ఇతర తాకట్టు వివరాలు **తెలియదు**	లోన్ లకౌంట్ నెం. SHLHTRPT0000429 **రూ. 17,11,110/-** (పదిహేడు లక్షల పదకొండు వేల ఒక వంద పది రూపాయలు మాత్రమే) 15-03-2022 నాటికి తదుపరి వడ్డీతో పాటు, కాంట్రాక్చువల్ రేటు మరియు/ లేక ఎప్పటికప్పుడు SHFL/NHB/RBI నిర్దేశించిన ప్రకారం పైన పేర్కొన్న మొత్తం, యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయాలు మొ॥వి కలుపుకొని, ఈ నోటీసు అందిన 60 రోజుల లోపు చెల్లించవలెను. డిమాండ్ నోటీసు తేది: 19-03-2022	రూ. 21,25,000/- (ఇరవై ఒక్క లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే) బిడ్ ఇంక్రిమెంట్ రూ. 10,000/- మరియు అటువంటి అనేకములు **ధరావతు సొమ్ము జమ (ఇయంవ్‌డి) (రూ.)** రూ. 2,12,500/- (రెండు లక్షల పన్నెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే) **ఇయంవ్‌డి సమర్పించుటకు చివరి తేది 20 జూలై 2022 సమయం ఉదయం 10.00 గం.ల నుండి సాయంత్రం 04.00 గం.ల వరకు**	ధరావతు సొమ్ము RTGS/ NEFTద్వారా ఇక్కడ ఇచ్చిన ఎకౌంట్ వివరాల ప్రకారము చెల్లించవలెను. **బ్యాంక్ పేరు:** యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, **శాఖ:** బాంద్రా కుర్లా కాంప్లెక్స్ ముంబాయి. **బ్యాంకు ఎకౌంట్ నెం.** కరెంట్ ఖాతా నెం. **911020013220315** IFSC code : UTIB0000230	23 జూలై 2022 సమయం: మధ్యాహ్నం 01.00 గం.ల నుండి 02:00 గం.ల వరకు	కస్టమర్ కేర్ నెం. 022-40081572 శ్రీ సతీష్ & మొబైల్ నం. 9849225412 ఆస్తులను పరిశీలించు- కొనుటకు తేది మరియు సమయం వేలానికి ముందు ఎప్పుడైనా ముందస్తుగా సమాచారమిచ్చి ఉదయం 11:00 గం.ల నుండి సాయంత్రం 04:00 గం.ల వరకు

ఆస్తి యొక్క వివరము

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వెంకటగిరి సబ్ జిల్లాకు చెందిన భూమి వెంకటగిరి మున్సిపాలిటీ, వెంకటగిరి లో కలదు. ఇది సర్వే నెం. 225/3 లో పట్టా నెం. 470, లే అవుట్ విస్తీర్ణం ఎ.0.85 సెంట్లు, సర్వే నెం.228/2 లో పట్టా నెం. 299 విస్తీర్ణం ఎ. 0.45 సెంట్లు, మొత్తం విస్తీర్ణం ఎ.1.30 సెంట్లు, డోరు నెం. 5/216 ఇంటి సమీపంలో, కాలేజిమిట్ట లో కలదు. మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నవి.

1వ అంశం: ప్లాట్ నెం. 16 కొరకు
తూర్పు వైపు : లేఅవుట్ రోడ్డు, పడమర వైపు : ప్లాట్ నెం. 23, దక్షిణం వైపు : ప్లాట్ నెం. 17, ఉత్తరం వైపు : ప్లాట్ నెం. 15
వీటి మధ్య కొలతలు తూర్పు నుండి పడమరకు 50 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణంకు 30 అడుగులు, విస్తీర్ణం 1500 చ.అ.లు లేదా 166.666 చ.గ.లు.
2వ అంశం: ప్లాట్ నెం. 17 కొరకు
తూర్పు వైపు : లేఅవుట్ రోడ్డు, పడమర వైపు : ప్లాట్ నెం. 22, దక్షిణం వైపు : ప్లాట్ నెం. 18, ఉత్తరం వైపు : ప్లాట్ నెం. 16
వీటి మధ్య కొలతలు తూర్పు నుండి పడమరకు 50 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణంకు 30 అడుగులు, విస్తీర్ణం 1500 చ.అ.లు లేదా 166.666 చ.గ.లు.
3వ అంశం: ప్లాట్ నెం. 18 కొరకు
తూర్పు వైపు : లేఅవుట్ రోడ్డు, పడమర వైపు : ప్లాట్ నెం. 21, దక్షిణం వైపు : ప్లాట్ నెం. 17, ఉత్తరం వైపు : ప్లాట్ నెం. 19
వీటి మధ్య కొలతలు తూర్పు నుండి పడమరకు 50 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణంకు 30 అడుగులు విస్తీర్ణం 1500 చ.అ.లు లేదా 166.666 చ.గ.లు.
1వ, 2వ మరియు 3వ అంశాలకు చెందిన షెడ్యూల్డ్ ఆస్తుల ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం 4500 చ.అ.లు లేదా 500 చ.గ.లు. ఇది శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా వెంకటగిరిలో ఉన్నది.

విక్రయము యొక్క సవిరమైన షరతులు మరియు నియమ, నిబంధనల కొరకు, దయచేసి **శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్**లోని లింక్‌ను http:https://www.shriramhousing.in/e-auction-residential లో చూడండి.

స్థలం: వెంకటగిరి, ఆంధ్రప్రదేశ్.
తేది: 18-06-2022

సంతకం/- అధీకృత అధికారి
శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్